నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం | 29 నవంబర్ 2023 పేజీలు 8

# వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత

- సామాన్య మానవునికి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యం
- గతంలో కంటే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- జీజీహెచ్‌లో క్యాథ్‌ల్యాబ్, సిటీ స్కాన్, రక్తనిధి కేంద్రం ప్రారంభం

కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:

వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగంలో రూ. 5. 95కోట్లతో ఏర్పాటు న్యూ క్యాథ్‌ల్యాబ్‌ను, న్యూ దయాగ్నోస్టిక్ మిగతా 2లో



డాక్టర్లతో మాట్లాడుతున్న దృశ్యం

మహాత్మ జ్యోతిబాపూలే

# అందరికీ ఆదర్శప్రాయుడు

- కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవకుమార్
- జ్యోతిబాపూలే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి : కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన



నివాళులర్పిస్తున్న దృశ్యం

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:

మహాత్మజ్యోతిబాపూలే అందరికీ ఆదర్శపాయుడు అని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవకుమార్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా నగరంలోని బిర్లాగేట్ వద్ద ఆయన విగ్రహానికి కర్నూలు ఎంపీ సంజీవకుమార్, జిల్లా కలెక్టర్ జి.సృజన పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ సంజీవకుమార్ మాట్లాడుతూ సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన మిగతా 2లో

# నంద్యాల టీడీపీలో కుదుపు



భూమా కార్యాలయం వద్ద

- భూమా వర్గం పదవులకు రాజీనామా
- నంద్యాల ఇన్‌ఛార్జీ మార్పుపై రాజీనామ అస్త్రం
- సమయం కోరినా... ఏకపక్ష నిర్ణయమా!
- రంగంలోకి దిగిన మాజీ మంత్రి
- తొందర పడవద్దని మీడియా సమక్షంలో సూచన
- కార్యాలయానికి రాజీనామాల సమర్పణ

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :

నంద్యాల నియోజకవర్గ టీడీపీలో రాజీనామాలు ఒక కుదుపు కుదిపాయి. మాజీ ఇన్‌ఛార్జి భూమా బ్రహ్మానందరెడ్డి వర్గం పదవులకు రాజీనామా చేసింది. నంద్యాల ఇన్‌ఛార్జి మార్పుపై భూమా వర్గం అధిష్టానంపై గరం గరంగా మిగతా 2లో

# విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన

- ముఖ్యమంత్రిచే వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన





మాట్లాడుతున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి

చాగలమర్రి, మేజర్‌న్యూస్ :

మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో దాదాపు రూ 138.59 కోట్లతో నిర్మించ తలపెట్టిన 220 కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ పద్ధతిలో మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర జలవనురుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ట్రాన్స్‌కో ప్రాజెక్ట్స్ ఎస్ఈ రామకృష్ణ, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఆళ్లగడ్డలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు 220 కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని వారు తెలియజేశారు. వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శంకరమ్మ భాయి, ఎంపీపీ వీరభద్రుడు, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మిగతా 2లో

అదనపు లోడ్ పేరుతో

# ప్రజలపై విద్యుత్ భారం

- లోడ్ ఛార్జీ పేరుతో రూ.1868లు వసూలు
- వాడుకున్నంత విద్యుత్‌కు బిల్లు చెల్లిస్తుంటే లోడ్ అప్‌గ్రేడేషన్ ఛార్జీలు ఎందుకు?
- విద్యుత్ శాఖపై వినియోగదారుల ఆగ్రహం

బండిఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:

విద్యుత్తు లోడ్ అప్‌గ్రేడ్ పేరుతో వినియోగదారులపై భారం మోపుతున్నారు. దీనికోసం అధిక విద్యుత్తు వినియోగిస్తున్న ప్రజల వద్దనుండి రూ. 1,868లు డెవలెప్‌మెంట్ చార్జెస్ పేరుతో వసూలు చేస్తున్నారు. విద్యుత్తు వినియోగదారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ చార్జెస్ పేరుతో, ట్రూఅప్ పేరుతో భారాన్ని మోపుతున్నారు. ఇపుడు గుట్టుచప్పుడు కాకుండా విద్యుత్తు లోడ్ అప్‌గ్రేడేషన్ పేరుతో ప్రజలపై భారాన్ని మోపుతున్నారు. గత 15 నెలల వ్యవధిలో వివిధ రకాల పేర్లతో విద్యుత్తు చార్జీలు పెంచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్తు నష్టాలను మిగతా 2లో



విద్యుత్తు మీటర్లు

సూర్య

బుధవారం | 29 నవంబర్ 2023

# నంద్యాల టీడీపీలో కుదుపు



ఆత్మహత్య యత్నానికి పాల్పడిన గుర్రం లక్ష్మీ

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. అధినేత చంద్రబాబుతో భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడిన తర్వాత సమయం కోరినా అధిష్టానం ఏకపక్షంగా ఇన్‌చార్జిని మార్చారని ఆరోపిస్తూ పదవులకు రాజీనామ చేశారు. రాజీనామాలను కార్యాలయానికి సమర్పించారు. జోనల్ -5 ఇన్‌చార్జి మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి రంగంలోకి దిగారు. రాజీనామాలు చేసి తొందర పడవద్దని మీడియా సమక్షంలో నాయకులకు సూచించారు. అధిష్టానంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. నాలుగున్నర ఏళ్ళు పార్టీని మోసి కార్యకర్తలకు అండగా నిలిచిన భూమాకు అధిష్టానం ఇచ్చే గౌరవం ఇదేనా! అంటూ ప్రశ్నించారు. పార్టీ పదవులతోపాటు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ పదవులు, ఐటిడిపికి మూకుమ్మడిగా రాజీనామ చేశారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి రాజీనామాలు చేయవద్దని వారించినా నాయకులు రాజీనామాలను సమర్పించారు.

అధిష్టానంతో మాట్లాడిన తర్వాత ఒక నిర్ణయానికి రావాలని భూమా సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అందుకు భూమా వర్గం ససేమిరా అంటూ రాజీనామాల అస్త్రాన్ని ప్రయోగించిన నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి మార్పుపై టీడీపీలో అలజడి రేగింది. టీడీపీ అధిష్టానం ఇన్‌చార్జిగా భూమాను తప్పించి మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు ఆ బాధ్యతలను అప్పగించింది. అధినేత చంద్రబాబు నాయుడు భూమా, ఫరూక్‌లతో విడివిడిగా మాట్లాడిన విషయం పాఠకులకు విధితమే. టీడీపీ అధ్యక్షులు అచ్చెం నాయుడు నంద్యాల నియోజకవర్గ ఇన్‌చార్జీగా మాజీ మంత్రి ఫరూక్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. అధిష్టానం నిర్ణయంతో నంద్యాల టీడీపీలో అసమ్మతి స్వరాన్ని భూమా వర్గం అందుకుంది. రెండురోజుల పాటు భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల నియోజకవర్గ టీడీపీ నాయకులతో, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి అధిష్టానం నిర్ణయాన్ని వారి ముందు ఉంచారు. కొద్దిరోజులు వేచి ఉందామని ఆ సమావేశాల్లో భూమా స్పష్టం చేశారు. ఈ క్రమంలో భూమా వర్గం నంద్యాల పట్టణం, నంద్యాల మండలం గోస్పాడు మండలాల్లో పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు పదవులకు బూత్ కన్వీనర్లకు, కస్టర్లతోపాటు ఐటి డిపికి మూకుమ్మడిగా రాజీనామ చేశారు. మంగళవారం సాయంత్రం టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. టీడీపీ అధిష్టాన నిర్ణయంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.



విలేఖరులతో మాట్లాడుతున్న బాలీశ్వరరెడ్డి

చంద్రబాబుతో మాట్లాడిన భూమా బ్రహ్మానందరెడ్డి నెల రోజుల సమయం కోరారని భూమా వర్గం తెలిపింది. ఆ లోగా నాయకులతో కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత ఇన్‌చార్జిని మార్చాలని భూమా కోరినట్లు తెలిపారు. అధిష్టానం ఈ అంశాన్ని పరిగణించకుండా ఏకపక్షంగా ఇన్‌చార్జిని మార్చడాన్ని తప్పు పట్టారు. భూమాతో పదవులు పొందామని, ఆయనకే పదవి లేనప్పుడు ఆ పదవులు తమకు అవసరం



రాజీనామ చేస్తున్న గోస్పాడు మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి

లేదని విలేఖరుల ఎదుట వ్యాఖ్యానించారు. భూమాకు పార్టీ నుంచి స్పష్టమైన హామీ రాకపోవడాన్ని భూమా వర్గం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. భూమా రాజీనామ చేయవద్దని చివరి వరకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా విఫలమైంది. రాజీనామ చేస్తున్నట్లు వార్త బయటకు రావడంతో జోనల్ -5 ఇన్‌చార్జి మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి రంగంలోకి దిగారు. భూమాతో ఫోన్‌లో మాట్లాడారు. టీడీపీ కార్యాలయంలో సమావేశం జరుగుతుండగానే అక్కడి నాయకులతో పాత్రికేయుల సమక్షంలో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. అధిష్టానంతో మాట్లాడతానని, అంత వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కోరారు. చివరకు రాజీనామాలను పార్టీ కార్యాలయంలో అందజేశారు. సమావేశం జరుగుతుండగా టీడీపీ మహిళా నాయకురాలు గుర్రం లక్ష్మీ ఒంటిపై కిరోసిన్ చేసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడటం కొసమెరుపు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

షేక్‌బాబూలాల్, ఎంపీటీసీ వెంకటరాముడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, ఆపరేషన్స్ ఈఈ రమణారెడ్డి, డీఈలు రవికాంత్‌చౌదరి, గోపినాథ్, తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఏఈలు షాజహాన్, అఖిల్, వైసీపీ నాయకులు సర్పంచ్ గోవిందయ్య, రామగురివిరెడ్డి, రహమాన్, చాంద్‌బాష, లక్ష్మానాయక్, దస్తగిరి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఫక్రుద్దీన్ ఎంపిక



విద్యార్థి ఫక్రుద్దీన్‌ను అభినందిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెండేకల్లు రైల్వే జంక్షన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థి ఫక్రుద్దీన్ జాతీయ స్థాయి అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పాండురంగరాజు తెలిపారు. ఈ నెల 21 నుంచి 23వతేదీ వరకు విశాఖపట్నం జిల్లా భీమిలిలో చక్కటి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్య కమిటీ చైర్మన్ నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజుతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థి ఫక్రుద్దీన్‌ను అభినందించారు. ఎంపికైన విద్యార్థి డిసెంబర్ నెలలో జార్ఖండ్‌లో జరిగే జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు పాండురంగరాజు తెలిపారు.

## పరిమితికి మించి.. ప్రమాదం పొంచి..

**గడివేముల, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల ప్రాణాలతో కొంత మంది ఆటో డ్రైవర్లు చలగాటమాడుతున్నారు. కనీస నిబంధనలు పాటించకుండా పరిమితికి మించి విద్యార్థులను ఆటోల్లో ఎక్కిస్తున్నారు. పాఠశాలకు అతివేగంతో ప్రయాణం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే.. ఇక అంతేనని తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి ఆటోల్లో చాలా మంది విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించడంతో ప్రమాదపు అంచున ప్రయాణాలు సాగుతున్నాయి. గడివేములకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులను ఆటోల్లో కుక్కి మరి తీసుకొస్తున్నారు. పాఠశాలకు వచ్చే సమయంలో, తిరిగి వెళ్లే సమయంలో విద్యార్థులను ఆటోల్లో ముందు భాగంతో పాటు వెనుక భాగంలో నిలబడి రాకపోకలు సాగించడం ఆందోళనలకు గురి చేస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు పాటించని వాహన డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న విద్యార్థులు

### మహాత్మజ్యోతిబాపూలే అందరికీ
## ఆదర్శప్రాయుడు

(మొదటిపేజీ తరువాయి)

వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఆడపిల్లలకు చదువు అవసరం అని ఆనాడే పాఠశాలలు నెలకొల్పిన మహనీయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ జ్యోతిబాపూలే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలేను స్మరించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, ఏఈవో జాకీర్‌హుసేన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ రోగులకు పోషక ఆహారం పంపిణీ

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలోని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో టీబి రోగులకు పోషక ఆహారం, సరుకులను పంపిణీ చేశారు. మంగళవారం టీబి సూపర్‌వైజర్ రాజు ఆధ్వర్యంలో డాక్టర్ భగవాన్ దాస్, డాక్టర్ శాంతి ప్రియ, ఎంపీహెచ్ఈఓ హుసేన్ రెడ్డిలు 21మంది టీబి రోగులకు టీబి విముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పవర్‌గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారు అందించిన పోషక ఆహారాన్ని వారికి అందజేశారు. వైద్య సూచనలను జారి చేశారు. పోషక ఆహారాన్ని తీసుకోవడం వలన టీబి వ్యాధిని తగ్గించుకోవచ్చని రోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు సరుకులను అందజేస్తున్న దృశ్యం

### అదనపు లోడ్ పేరుతో
## ప్రజలపై విద్యుత్ భారం

(మొదటిపేజీ తరువాయి)

పూడ్చుకోవడానికి కొత్తమార్గాన్ని ఎంచుకొని ప్రజల నడ్డీ విరుస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన విద్యుత్తు మీటర్లకు వారి గృహ అవసరాల నిమిత్తం లోడ్‌లను పెంచే విధంగా ప్రణాళికలు తయారుచేసి డెవలప్‌మెంట్ చార్జీల పేరుతో రూ.1860లు భారాన్ని మోపుతున్నారు. కానీ లోడ్ అప్‌గ్రేడ్ చేయకపోయినా తమ గృహ అవసరాల కోసం వినియోగించినంత మేరకే విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నామని మళ్లీ ఇలాంటి లోడ్ అప్‌గ్రేడేషన్ పేరుతో చార్జీలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామానికి నెలకు 3 విద్యుత్తు గృహ విద్యుత్తు మీటర్ల అప్‌గ్రేడేషన్ చేయాలని తమ సిబ్బందికి లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనిద్వారా మండల వ్యాప్తంగా 20 గ్రామాల పరిధిలోని విద్యుత్తు వినియోగదారుల నుండి నెలకు రూ.1లక్ష 10వేలు చొప్పున వసూలు చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా అక్రమంగా లోడ్ చార్జీల పేరుతో తమవద్ద నుండి బిల్లులు వసూలు చేయడం తగ్గించాలని వినియోగదారులు కోరుతున్నారు.

# వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత





క్యాథ్‌లాబ్, సిటిస్కాన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

బ్లాక్‌లో రూ.3.5కోట్లతో ఏర్పాటు చేసి సి.టిస్కాన్‌ను, రక్తనిధి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన యంత్రాల పనితీరును వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ క్యాథ్ ల్యాబ్ ద్వారా గుండుకు సంబంధించి యాంజియో, న్యూరాలజీకి, నెఫ్రాలజీకి, మెదడకు సంబంధించిన రక్తపు నాళాల్లో ఏర్పడుతున్న అడ్డంకులను గుర్తించవచ్చున్నారు. సిటిస్కాన్ ద్వారా శరీరంలో ఉండే గుండె, లివర్, ప్యాంక్రియాస్, బ్లాడర్, రక్తనాళాలు, ఎముకల స్కాన్ చేసి 360డిగ్రీలు మనిషిని స్కాన్ చేయవచ్చున్నారు. పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆరోగ్యశ్రీకి రూ.5వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో 3వేల రకాల జబ్బుకు రూ.10వేలకోట్లు ఖర్చు చేశామన్నారు. విద్యకు, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైఎస్సార్ పరిపాలనలో సామాన్య మానవుడు కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యం అందుతోందన్నారు. ప్రభుత్వాసుపత్రి ల్లో మెరుగైన వైద్యం అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు ఎంపీ సంజీవకుమార్, ఎమ్మెల్సీ మధుసూధన్, జిల్లా కలెక్టర్ జి.సృజన, నగర మేయర్ బి.వై.రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, సీఎస్ఆర్ఎంఓ బివి.రాము, యూరాలజీ విభాగ ప్రొఫెసర్ సీతారామయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గోనెగండ్లలో కుక్కల వీరంగం- నలుగురికి తీవ్రగాయాలు

**మండలంలో 11 నెలలో 3004 మందికి గాయాలు**



కుక్క కాటుతో గాయాలపాలైన వారితో జనసేన నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెల్లండ్లతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల కుక్కల దాడులు పెరిగిపోయాయి. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో చింతలాముని స్వామి దేవాలయం దగ్గర ఉన్న నాలుగురి వ్యక్తుల పై కుక్కలు దాడి చేశాయి. వారికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. జనసేన నాయకులు గానుగబాషా తదితరులు బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్సచేయించారు. ఈ ఏడాది 11 నెలలో మండలంలో కుక్క కాటు కు గురియిన వారు 3004 మంది కాగా అందులో 1004 మంది ఆసుపత్రిలో చికిత్స చేయించు కోగా మిగిలిన వారు గ్రామాల్లో నాటు వైద్యం చేయించుకున్నారు. గానుగబాషా మాట్లాడుతూ కుక్కల గుంపులు. గ్రామంలోని వీదుల్లో తిర గకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్న పిల్లలు, వృద్ధులు, విద్యార్థులు ఆరుబయట తిరగాలంటే భయపడుతున్నారని తెలిపారు.

# హామీలు నెరవేర్చిన ప్రభుత్వం మనది- వైసీపీ మండల అధ్యక్షుడు రవి యాదవ్

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** నందికొట్కూరు మండల శాతనకోట గ్రామంలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసీపీ నాయకులు గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీ నందికొట్కూరు మండల అధ్యక్షుడు రవి యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలను ఉన్నతమైన స్థానాలలో కూర్చోబెట్టే వరకు అలుపెరగని కృషి చే స్తున్నారని



పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా మరెన్నో కార్యక్రమాలు ఈ వర్గాల అభివృద్ధికి చేపట్టారని అన్నారు. ఈ వర్గాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు గత ప్రభుత్వ పాలనను, ప్రస్తుత వైసీపీ పాలనను పోల్చి చూడాలని అన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని 2024లో జరుగబోవు ఎన్నికల్లో మరోసారి వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాతనకోట గ్రామ సర్పంచు జనార్ధన గౌడు, ఉప సర్పంచు యేసురత్నం, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పారదర్శక పాలనతో సంక్షేమాభివృద్ధి చేసి అన్ని రాష్ట్రాల దృష్టి ఆంధ్రప్రదేశ్ వైపు తిప్పి ఆదర్శంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని, అందుకే రాష్ట్రానికి జగన్ కావాలని జడ్పిటిసి శంకర్‌రెడ్డి, ఎంపిపి తిరుపాలమ్మ, వైసిపి మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డిలు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే శిల్పా ఆదేశాల మేరకు మండల పరిధిలోని బాపనంతాపురం గ్రామం సచివాలయం పరిధిలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని వైసిపి నాయకులు నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసి నగదు బదిలీ డ్యాష్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల పథ కాలతో నేరుగా సంక్షమ ఫలాలను లబ్దిదారులకు అందజేసి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఏ విధంగా కృషి చేశారో వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన ఘనత జగన్‌దేనని అన్నా. రాష్ట్రంలో జగన్, నియోజకవర్గంలో శిల్పా ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించి ప్రజల వద్దకే పాలన అందించారని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా జగన్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దితే,



డ్యాష్‌బోర్డును ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

శ్రీశైలం నియోజకవర్గాన్ని ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా శిల్పా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ జగనన్న సీఎం కావాలి

**జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబులాల్**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్న కావాలని చాగలమర్రి మండల అధ్యక్షుడు వీరభద్రుడు, జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబూలాల్, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు ఎంపిటిసి వరికూటి వెంకటరాముడు, సర్పంచు శంకరమ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వైసిపి జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల వివరాల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ఎవరికీ ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చేస్తున్నారని ప్రశంసించారు. జగనన్న పాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కరించడం జరిగిందని వారు తెలిపారు.ప్రజలకు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ దాదాపుగా అమలు చేయడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇలా పని చేసిందా అని వారు ప్రశ్నించారు. తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే ఇక ప్రజల సమస్యలే ఉండబోవనిధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దోలా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు, శేషు రమేష్ తోడేళ్ల పల్లె సర్పంచ్ గోవిందయ్య మూర్తి నరసింహస్వామి చైర్మన్ సుబ్బరాయుడు వైసిపి నాయకులు రెహమాన్, లూకా ప్రసాద్, గుర్రప్ప, దస్తగిరి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రమాదకరమైన వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరెడ్డి, విజయమహిళా మండలిసభ్యురాలు కోరారు. మంగళవారం మండల కేంద్రమన గోనెగండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు విజయ మహిళా మండలి ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రతపట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెచ్చివీ. ఎయిడ్స్,సుఖవ్యాధుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ప్రస్తుత రోజుల్లో ప్రాణాంతకమైన వ్యాదలు ప్రభలు తున్నాయి. కాబట్టి వాటి నుంచి రక్షణ చేసుకోవాలని కోరారు. వ్యాధులు సోకిన తరువాత ట్రీట్మెంట్ తీసుకునేకంటే ఆ వ్యాధులు సోకకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తలు ఎంతో అవసరం అని విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.





# రూ.11లక్షలు మోసపోయిన నిరుద్యోగి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వాసవి నగర్‌లో నివాసముంటున్న శ్రీనివాసులు ఆన్‌లైన్‌లో ఉద్యోగం చేయాలనుకొని ఓ లింక్‌ను టెలిగ్రామ్ యాప్‌లో క్లిక్ చేసి రూ.11.67లక్షలు మోసపోయాడు. శ్రీనివాసులు టెలిగ్రామ్ యాప్‌లో ఓ క్లిక్‌ను లింక్‌ను క్లిక్ చేశారు. ఉద్యోగంలో భాగంగా హోటల్‌ను బుక్ చేసుకోవడానికి రూ.10వేలు డిపాజిట్ చేస్తే రెండింతలు అమౌంట్ వస్తుందని చెప్పడంతో వివిధ రకాల బ్యాంక్ లావాదేవీల ద్వారా రూ.11.60లక్షలు పంపాడు. తిరిగి డబ్బులు వేయాలని యాప్ ద్వారా మెసేజ్ రావడంతో తాను మోసపోతున్నట్లు తెలుసుకున్నాడు. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫోన్ చేశాడు. దీనిపై 4వ పట్టణ పోలీసులు శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కుటుంబ కలహాల కారణంగా వ్యక్తి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న సందీప్(ఫైల్‌ఫోటో)

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని గురురాఘవేంద్రనగర్ నివాసముంటున్న సందీప్(23) కుటుంబ కలహాల కారణంగా మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గురు రాఘవేంద్రనగర్‌లో నివాసముంటున్న సందీప్, భార్య త్రివేణిలు దంపతులు. గత కొంతకాలంగా గొడవలు పడుతున్నారు. అయితే సందీప్ ఇంట్లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంతలో భార్య గడియ పగులగొట్టి చూసి హుటాహుటినా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. సందీప్ తాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు 4వ పట్టణ పోలీసులు తెలిపారు.

# మట్టి ఖర్చులు అందించిన ఎంపీడీవో గోపికృష్ణ

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని లింగాల గ్రామంలో గంటా ప్రసాద్ అనే వ్యక్తి హార్ట్‌ఎటాక్‌తో మరణించగా అతనికుటుంబానికివైఎస్ఆర్ బీమా 10వేల రూపాయలు ఆయన భార్య మహేశ్వరి ఎంపీడీవో గోపికృష్ణ అందజేశారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీమ సొమ్మును అందిస్తున్న ఎంపీడీవో గోపికృష్ణ

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన రామోళ్ల నాగేంద్ర

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయనిపేట గ్రామానికి చెందిన రామోళ్ల నాగేంద్ర (44) అనే వ్యక్తి మద్యానికి బానిసై తన ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెలితే బనగానపల్లె మండలం కాపులపల్లె గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగింది. ఇతనికి ఒక కూతురు, ఒక కొడుకు మద్యానికి బానిసై భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. ఇది భరించలేక భార్యా భర్తను వదిలేసి పిల్లలను తీసుకొని తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఇది భరించలేక రామోళ్ల నాగేంద్ర జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య వెంకట సుబ్బమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రమేష్ రెడ్డి తెలిపారు.

# ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయిలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లె గ్రామ పంచాయితీ పరిధిలో జల జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి తెలిపారు. మంగళవారం చింతలాయపల్లె మజార గ్రామమైన రాఘవరాజుపల్లిలో జరుగుతున్న జలజీవన్ మిషన్ పథకం పనులను ఆయన పరిశీలించారు. వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న అంబటి గురివిరెడ్డి

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు దూదేకుల నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.బిసిల అభ్యున్నతికి పూలే చేసిన సేవలను పలువురు కొనియాడారు.కార్యక్రమంలో దూదేకుల నూర్ భాషా మండల అధ్యక్షుడు పి లాలయ్య,ప్రధాన కార్యదర్శిడి.బ్రహ్మయ్య, కోశాధికారి నాగశేషు, ఉపాధ్యక్షుడు సుద్దపల్లె దస్తగిరి, ఉప కార్యదర్శి బి ఇమాములు, కమిటీ సభ్యులు పీరయ్య దస్తగిరి పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 29 | నవంబరు 2023

## 6వ సచివాలయం పరిధిలో జగనన్న పల్లెకు పోదాం



జండా ఎగుర వేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో ఆరవ వార్డు సచివాలయం తొమ్మండ్రు వీధి లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు జగనన్న పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగా రెడ్డి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు గోపవరం నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆరవ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్స్ఫర్ ద్వారా సుమారు 23 కోట్ల పైచిలుకు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, సచివాలయం కన్వీనర్ శంకర్ రెడ్డి, బండి నరసయ్య, వైఎస్సార్సీపీ నాయకులు బద్రి లింగారెడ్డి, బద్రి మణికంఠ రెడ్డి,రాచం రెడ్డి రఘునాథరెడ్డి, కల్లుట్ల స్వామి రెడ్డి, వాలంటీర్స్,సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు,పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరం పార్టీ జెండాను వార్డు కౌన్సిలర్ లు,మరియు పట్టణ అధ్యక్షులు చేతుల మీదుగా ఎగురవేయడం జరిగినది.

## ఈనెల 30న మహారుద్రయాగం, హోమాలు

**వెల్దుర్తి, మేజర్న్యూస్‌:** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఈనెల 30వ తేదిన పట్టణంలోని రాజ రాజేశ్వరి(పశువుల)ఆలయంలో మహారుద్రయాజ్ఞం, హోమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు విశ్రాంత ఉపాధ్యాయుడు వివిఎస్.రామమూర్తి కుమారుడు వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమేశ్వరుడికి ప్రీతికరమైన రుద్రహోమం, యజ్ఞలు చేయడంతో భక్తులకు ఎంతో శుభం చేకూరుతుందన్నారు. వేద పండితుల సమక్షంలో గురువారం సాయంత్రం ఐదు గంటలకు లక్ష్మిగణపతి హోమం, రుద్ర హోమం, సుదర్శన హోమం, అదిత్యాది నవగ్రహ హోమం, కాలబైరవహోమం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున భక్తులు మహారుద్రయజ్ఞం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు 8886333463 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## బనగానపల్లెలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 96వ బూత్ శివరామ్ టాకీస్, రిజిష్టర్ ఆఫీసు ఏరియాల్లో ముస్లీం మైనార్టీ నాయకులు టీడీపీ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేసి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించడం జరిగింది. 2024 ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొని రావాలని వారు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుల్లారెడ్డి, జాకిర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావుపూలే అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బరరావు అన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే 133వ వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జ్యోతిరావు పూలే ఆత్మస్థైర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు బతుకన్న, బజారన్న, పోతుల శేఖర్, షేక్‌ఖాజాహుసేన్, ప్రమీల, వెంకటసుజాత, సత్యరాజు, లాజరస్, ఖాద్రి, వెంకటన్న, చంద్రశేఖర్, సుబ్రమణ్యం, నాగశేషు, దేవకుమార్, కృష్ణారెడ్డి, లక్ష్మి, మద్దమ్మ, ఎల్లమ్మ, పుష్పలీల, లలితమ్మ పాల్గొన్నారు.

## వానాల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాణాల గ్రామంలో మంగళవారం సర్పంచ్ లత అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు వివరాలు ఉన్న బోర్డును మోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ లతా తో కలిసి బోర్డును ఆవిష్కరించారు సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దూసుకు వెళ్తున్నారని సర్పంచ్ లతా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాజా సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## టీడీపీ గ్రాఫ్‌ని పెంచడానికే నాపై దుష్ప్రచారం

- ఆదోనిలో జరిగిన ప్రతిదానికీ నన్ను, జయమనోజ్ రెడ్డిని బద్నాం చేస్తున్నారు ..
- సాయం కోరి వచ్చిన బాధితుల పక్షాన నిలబడటం తప్పా?
- అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యం
- పత్రికల్లో వచ్చిన ఆరోపణలపై బహిరంగ చర్చకు మేం సిద్ధం
- ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆదోనిలో తెలుగుదేశం పార్టీ పూర్తిగా కనుమరుగయ్యిందని, కాస్త ఆ పార్టీని లేపడానికే నిరాధార ఆరోపణలతో తనపై, తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆదోని ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ భూములు, రేషన్ బియ్యం, మట్కా, క్రికెట్ బెట్టింగ్ తదితర వాటి గురించి కొన్ని పత్రికలలో తమ కుటుంబంపై లేనిపో నివి సృష్టించి అవాస్తవ రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ ఏమి జరిగినా, ఎవరు ఏ తప్పుడు పనులు చేసినా తన పేరుని, తన కుమారుడు జయమనోజ్ రెడ్డి పేరుని బద్నాం చేయడమే పనిగా పెట్టుకో వడం ఆదోనిలో పరిపాటిగా మారిందని విమర్శించారు. వైసీపీకి చెందిన కొంతమంది వ్యాపారస్తులు పట్టాదారుల నుంచి న్యాయబద్ధంగా భూమిని కొనుక్కొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాన్ని వెంచర్ వేసి వ్యాపారం చేశారు. అయితే ఆ క్రమంలోనే జయమనోజ్ రెడ్డి పేరు బయటకు రావడం దురదృష్టకరమ న్నారు. దీంట్లో మాకు గాని మా కుటుంబానికి గానిఎలాంటి సంబంధమూ లేదని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎలాంటి అవినీతి కార్యక్రమాలకు తావివ్వకుండా జగనన్న సుపరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అడుగు జాడల్లోనే అవినీతి, అక్రమాలకు దూరంగా.. ప్రజలకు దగ్గరగా ఉంటూ ఎంతో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. రాజకీయంగా ప్రజా జీవితంలో నీతిగా న్యాయబద్ధంగా ప్రజల కోసం బ్రతకాలనుకునే వాళ్లం, అంతేతప్ప ఇలా దిగజారిపోయే పనులు తమ కుటుంబం ఎన్నటికీ చేయదని వెల్లడించారు. తన సాయం కోరి వచ్చినబాధితుల పక్షాన నిలబడటం వల్లనే నిందలు మోయాల్సి వస్తుందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన ఆదోనికి ఒక ఐఏఎస్ స్థాయి అధికారి అవసరం లేదని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు భావించారు కాబట్టే ఆయన్ని బదిలీ చేశారు.దీనికి తమకేం సంబంధం అని ప్రశ్నిం చారు. తన నుంచి గాని, తన కుటుంబం నుంచి గాని ఎవరికైనా అన్యాయం జరిగింది అని దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాం, ప్రజల కోసమే పని చేస్తాం. కొన్నిరోజులుగా పత్రికలలో అబద్ధపు రాతలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. పత్రికలలో వచ్చిన ఆరోపణలపై బహిరంగ చర్చకు మేం సిద్ధమని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ప్రకటించారు. మేము తప్పుడు పనులు ఎప్పటికీ చేయం.. తప్పుడు పనులు చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. సర్వే నెంబర్ 449/1లో 3ఎకరాల 21 సెంట్లు భూమి తమకు పెద్దల నుంచి వచ్చిన ఆస్తి అని, ఈ విషయంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిని ఆశ్రయిస్తే ఆయన కోర్టుకు వెళ్ళమని సలహా ఇచ్చారే తప్ప,దీంట్లో ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధమేలేదని అజీమ్ భాషా అన్నారు. కోర్టు ద్వారా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, ఎమ్మెల్యే అండగా నిలబడ్డారు కాబట్టే తమకు న్యాయం జరిగిందని తెలిపారు.

## టీడీపీని గెలిపించండి అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా

★ పార్టీ తాలూకా ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ భరోసా
★ హొళగుందలో సుజాతమ్మ సుడిగాలి పర్యటన

**హొళగుంద,మేజర్న్యూస్ :** టీడీపీని గెలిపించండి అన్నివిధాలుగా అభివృద్ది చేస్తా నంటూ పార్టీ ఆలూరు నియోజికవర్గ ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ ప్రజలకు భరోసా ఇచ్చారు.మంగళవారం సాయంత్రం హొళగుందలో ఆమేకు నాయకులు,కార్యాకర్తలు ఘన స్వాగతం పలికారు.పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు.ఆంతకు ముందు ఆమే సుంకలమ్మ అవ్వకు ప్రత్యేకంగా పూజలు చేయించారు.ఆనంతరం బీసీ,రాజానగర్,జెంగాలి,ఈబీసీ కాలనిలో బాబు షూరిటీ,భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబుతో మేము సైతం అనే కార్యాక్రమంలో భాగంగా ఆమే సుడుగాలి పర్యటించారు.ఆమే వస్తంటే ప్రజలు,మహిళలు స్వాగతించారు.పెద్ద ఎత్తున్న పార్టీ నాయకులు, కార్యాకర్తలతో పాటు జనం హజరైయ్యాయి. ఈ సందర్బంగా పార్టీ జాతీయ నేత నారాచంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన పథకాల మెని ఫేస్టో కరపత్రాలను ఇచ్చి ప్రజలను వివరించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడీపీని గెలించాలని భవిష్యత్తు ఉంటుందని ప్రజలకు తెలిపారు.ఐదేళ్ళ పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు.ప్రధానంగా రోడ్లను పట్టించుకునే నాధుడు లేరని విమర్శించారు.ప్రజలకు సుపరి పాలన కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.ఈ కార్యాక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తిప్పయ్య,సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి,యువ నాయకులు ఆర్దగేరి రఘుప్రసాద్‌రెడ్డి,హెబ్బటం విష్ణువర్దన్‌రెడ్డి,కాకి సితయ్య,టౌన్ ప్రెసిడెంట్ మల్లికార్జున,ముస్లీం మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఆదాం,వీరేంద్ర,వీరసేనరెడ్డి,చౌళారెడ్డి,ఉప సర్పంచ్ సవారప్ప,గోఫాల్, ఐటిడీపీ తాలుకా అధ్యక్షుడు నాగేంద్ర,కార్యాదర్శి హనుమంతు,సురేశ్, తిప్పన్న,హోటల్ విజయ్,ముద్దటమాగి తిమ్మారెడ్డి,రామాంజి, లక్ష్మన్న, టీఎన్ఎస్ఎఫ్ మల్లికార్జున,గజ్జహల్లి రామలింగ, ఎర్రిస్వామి,నబిరసూల్,చంద్రశేఖర్, మంజునాథగౌడ్,జనసేనా పార్టీ నాయకులు,కోట్ల యూత్ నాయకులు,కార్యాకర్తలు పాల్గొన్నారు.



కోట్ల సుజాతమ్మకు పూలమాలను వేసి స్వాగతం పలకుతున్న మహిళలు

## రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న రాక్షస పాలనకు రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు.మండలంలోని చింతలచెరువు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు.గ్రామానికి చేరుకున్న మాజీమంత్రికి గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామాల్లో అభివృద్ధి పడకేసిందని రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలు,నిరుద్యోగులు, యువత జగన్ నియంత పాలనకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆరోపించారు.తెదేపా అధికారంలోకి వస్తే రాష్ట్రానికి కంపెనీలు వస్తాయని, నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆమె తెలియజేశారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు, నారాయణ రెడ్డి సర్పంచి మాధవి,టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు,చిన్నకేశాల్ రెడ్డి,రామచంద్రారెడ్డి,బాలగురప్ప,కొలిమి షరీఫ్,హనీఫ్,సంజీవ రాయుడు,చంద్రశేఖర్ రెడ్డి,కొండయ్య, లక్ష్మి నారాయణ రెడ్డి,రామసుబ్బయ్య, నాగేంద్ర,గోపాల్,శేఖర్‌రెడ్డి ,పాలష రీఫ్,చిన్నపురెడ్డి,బషీర్,తదితరులు పాల్గొన్నారు.



షూరిటీ బాండ్లను అందిస్తున్న మాజీ మంత్రి

# ఎన్ని జన్మలెత్తినా మమ్ములను భయపెట్టలేరు

**మా మీద నమ్మకంతోనే తెదేపాలోకి వస్తున్నారు..భూమా అఖిలప్రియ**



భూమా అఖిలప్రియ సమక్షంలో తెదేపాలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** అందరూ కుమ్మక్కై మమ్ములను భయపెట్టాలని పన్నాగాలు పన్నుతున్నారని, ఎన్ని జన్మలెత్తినా ఎవరు మమ్ములను భయపెట్టలేరని మా మీద నమ్మకంతోనే తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల ఎస్సీ కాలనీలో 70 కుటుంబాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని కక్ష సాధింపులు అధ్యాయంగా పరిపాలన నడుస్తుందని ఆమె ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అందుకే మేము ఎక్కడికి పోయినా ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. ఆళ్లగడ్డ తాలూకా రాజకీయాల్లో భూమా దంపతులు అంటేనే కార్యకర్తలను కాపాడుతారని, ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటారని ఆమె అన్నారు. ప్రస్తుతం తాలూకాలో వైకాపా నాయకులు చేస్తున్న రాజకీయాలను చూసి సిగ్గుతో తలవంచుకొనేలా ఉన్నాయన్నారు. డబ్బులు తీసుకొని పంచాయతీలు ఆమె ఆరోపించారు.మా కుటుంబ సభ్యులతో కలిసి అందరూ కుమ్మక్కై మమ్ములను భయపెట్టాలని చూస్తున్నారని ఎన్ని జన్మలెత్తినా వారు భయపెట్టలేరన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే జన రంజకమైన పాలన ఉంటుందన్నారు. పడకండ్లలో అభివృద్ధి చేసింది మా హయాంలోనే అన్నారు. గతంలో చేరిన వారు పలువురు తమ తప్పు తెలుసుకొని తమ దగ్గరకు వస్తున్నారని వారి రాకను మేము స్వాగతిస్తున్నామన్నారు. మా ఇంట్లో మనుషులైన మీరుతిరిగి మా దగ్గరికి రావడం సంతోషంగా ఉందన్నారు. వైకాపా, బిజెపికి చెందిన 70 కుటుంబాల వారు నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు.అందరం కలిసి ఆళ్లగడ్డను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లామని అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమేనని భూమా అఖిలప్రియ అన్నారు. చిన్న స్వామి, సుబ్బరాయుడు, నడిపెన్న, ఓబులేసు, ఓబుళపతి తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భార్గవ్ రామ్, భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, తెదేపా నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, కందుకూరు మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బాల పుల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, మద్దిలేటి ఉన్నారు.

# జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం -జడ్పీటీసీ యుగంధర్ రెడ్డి

**– అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు– ఎంపీపి మల్లు వెంకటేశ్వరమ్మ**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్:** మిడ్తూరు మండల పరిధిలోని తలముడిపి గ్రామంలో పల్లెకు పోదాం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్‌పిటిసి యుగంధర్ రెడ్డి, ఎంపీపి మల్లు వెంకటేశ్వరమ్మ, మండల వైసీపి కన్వీనర్ లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జడ్‌పిటిసి యుగంధర్ రెడ్డి అన్నారు. మల్లు వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ సంక్షేమం పల్లెస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు వైసీపితోనే సాధ్యమని గ్రామాల్లో అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరికి, ప్రతిపక్షాలకు కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనని దేశంలో నవరత్న పథకాలతో ముందుండి నడిపించిన ఘనత జగన్‌దేనని అన్నారు. రైతులకు రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అందిస్తున్నామన్నారు. అనంతరం సహకార సొసైటీ చైర్మన్ నాగ తులసిరెడ్డి మాట్లాడుతూ శాప్ చైర్మన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటి నుండి గ్రామస్థాయి వరకు నిధులు మంజూరు చేయించి నందికొట్కూరును అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని ఆయన అన్నారు.మార్కెట్‌యార్డు చైర్మన్ రహత్ జబ్బార్, నంద్యాల జిల్లా ఐటి వింగ్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా శివరామ కృష్ణారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రవి, ఈఓఆర్‌డి బాబా ఫకృద్దీన్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మల్లు శివనాగిరెడ్డి తదితర వైసీపి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్‌పిటిసి యుగంధర్ రెడ్డి

# పూలే ఆదర్శాలతో తెలుగుదేశం ప్రగతి పథంలో ముందుకు



పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎన్‌ఎండి ఫరూక్, ఏవీ సుబ్బారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, స్ఫూర్తి మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతిపథంలో ముందడుగులు వేస్తుందని నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఎన్‌ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పద్మావతినగర్ ఆర్చి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని ఎన్‌ఎండి ఫరూక్, ఏవీ సుబ్బారెడ్డి, ఎన్‌ఎండి ఫిరోజ్‌లు కలిసి ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల అభ్యున్నతికై కృషి చేసి ఒక గొప్ప సామాజిక సేవకునిగా, సంఘ సంస్కర్తగా అనేక విప్లవాత్మకమైన మార్పులను ఆనాడే తీసుకుని వచ్చిన మహనీయుడు అన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి ఎంతో పోరాడిన జ్యోతిరావు పూలే, వారి సతీమణి సావిత్రిబాయి పూలే ఆదర్శవంతంగా నిలిచారన్నారు. అనేక విద్యాసంస్థలను ప్రారంభించి చదువుతోనే ఏదైనా సాధించవచ్చని ఆనాడే విద్య ప్రాధాన్యతను తెలియజేశారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిని వారి ఆదర్శాలను తీసుకుని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీలను అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానాలను, హోదాలను, అవకాశాలను కల్పించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నారా చంద్రబాబు నాయుడు నిలిచారని అన్నారు. మహాత్మాజ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శాలను కొనసాగిస్తామని వారి మార్గంలో ఈ ప్రభుత్వం పయనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తులసిరెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, మనోహర్‌చౌదరి, బుగ్గ రాముడు, గోవింద్‌నాయుడు, సుధాకర్, సొహైల్, మహేష్‌బాబు, మాబాషా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మల్లాలమ్మకు ప్రత్యేక పూజలు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విక్టోరియాపేటలో వెలసిన మల్లాలమ్మ (మల్లేశ్వరమ్మ)దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మేదరి కులసంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఆకుపూజ, కుంకుమార్చన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం సందర్భంగా, అమ్మవారి కుంభోత్సవాన్ని మహిళల కలశాలతో, డప్ వాయిద్యాలతో, బాణసంచ పేలుస్తూ, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించి మేకపోతులను బలిదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేదరి కులస్థులు ఈరయ్య, నరేష్, వెంకటేష్, బాబు, రఘు, విజయ్, మధు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



పూలే విగ్రహం వద్ద ప్రజాసంఘాల నాయకులు అధికారులు

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, విద్యాభివృద్ధికి కృషి చేసన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు. పాములపాడులోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పూలే 132 వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాసామాజిక రాయలసీమ మహాసభ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నాగన్న, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల సంజీవరాయుడు వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ కరస్పాండెంట్ ఆర్‌ఎస్సార్ గోపాల్,లు. అనంతరం ప్రముఖులు పూలే విగ్రహానికిపూలమాలలువేసిసత్కరించారు. ఈసందర్భంగావక్తలుమాట్లాడుతూ రాజకీయాలకతీతంగా, కులమత బేధాలకు తావు లేకుండా అన్ని ప్రజాసంఘాలు అధికారులు నాయకులు కలిసి పూలే కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. ఆయన ఆశయం మేరకు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అందరూ తమ వంతు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, బీసీ సంఘం నాయకులు ఎల్ల గౌడ్ ముద్రగడ శ్రీనివాసరావు జాల రామ్మోహన్, సాయి కృష్ణ వేణుగోపాల్ సురేష్ వినోద్ కుమార్ వెంకటేశ్వర్లు గౌడ్ ప్రవీణ్ కుమార్ గౌడ్ మేకల భాస్కర్ తిరుపతయ్య రాయపాటి మురళీమోహన్ దర్గయ్య బాలస్వామి పాములపాడు మాజీ సర్పంచ్ ఎల్లయ్య, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో 133వ జ్యోతిరావుపూలే వర్ధంతి



జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మన్నె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** అణ గారిన వర్గాల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి కృషి చేసిన సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు, సమసమాజ స్థాపన కోసం పోరాడిన యోధుడు దివంగత మహాత్మా జ్యోతిరావుపూలే అని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా బీసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున ఆద్వర్యంలో మంగళవారం జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక టిడిపి కార్యాలయం నందు జ్యోతిరావుపూలే చిత్రపటానికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం వర్ధంతి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంధం శ్రీనివాసులు, సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, గండికోట రామసుబ్బయ్య, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, ఎల్ఐసి శ్రీరాములు, చక్రపాణి గౌడ్, మల్లెంపల్లె ఎస్‌పి సుంకన్న, ఐ టిడిపి హుస్సేన్‌పీరా, ధను, నీలం ప్రభాకర్, సందు నారాయణ, ఉడుములపాడు టివి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, వీరాంజినేయులు, సీసంగుంతల బబ్లూయాదవ్, జగన్ పాల్గొన్నారు.

# కులుమాలలో నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ట



కులుమాలలో పూజలు అందకుంటున్న నల్లపోచమ్మ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కులుమాల గ్రామంలో మంగళవారం నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రధలలో నిర్వహించారు. కార్తీక మాసం లో అమ్మవారి విగ్రహంను ప్రతిష్ఠించేందుకు గ్రామస్థులు ఆదివారం నుంచి వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించారు. మూడు రోజులు అమ్మవారి విగ్రహంకు ధ్యాన్యపూజ,పుష్పపూజ, జలపూజ, గంధపూజలను నిర్వహించారు. మంగళవారం తెల్లవారు జామున భక్తులు నిప్పులపై నడిచి తమకు అవనవారి పట్ల ఉన్న భక్తిని చాటుకున్నారు. మంగళవారం ఉదయం నల్లపోచమ్మ విగ్రహంను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ అర్చకులు భక్తులకు భోజన సౌకర్యంనుఏర్పాటుచేశారు. రాత్రిభజనకార్యక్రమాన్ని నిర్వహించారు.

# మహాత్మా పూలేకు ఘన నివాళి



పూలెకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలె వర్ధంతి సందర్భంగా మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని ఆత్మకూరు రోడ్డులో ఉన్న పూలె విగ్రహానికి నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమసమాజ స్థాపనకు, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ సమాన హక్కుల కోసం పోరాడిన పూలె ఆశయ సాధన కోసం అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షుకూర్, కౌన్సిలర్ ముల్లా జాకీర్, వైసీపీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ, వైసీపీ నాయకులు ఇనాయతుల్లా, తమ్మడపల్లి విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌తోనే సంక్షేమ పాలన



పల్లెకు పోదాం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపి సంజీవరెడ్డి

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని ఎంపీపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస రెడ్డిలు తెలిపారు. మంగళవారం లింగాపురం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం వైసీపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గ్రామాల అభివృద్ధి, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్‌కే పట్టం కట్టాలన్నారు. లింగాపురం గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.32కోట్లమేర ప్రభుత్వ నిధులు అందాయని వారు తెలిపారు. ఎంపీడీఓ వాసుదేవ గుప్తా, జేసీయస్ మండల కన్వీనర్ పుల్లారెడ్డి, దేశు రామిరెడ్డి, ఈఓఆర్‌డి శ్రీనివాసులు, పంచాయితి కార్యదర్శి సునీత, గ్రామ వైసీపి నాయకులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో నీరు విడుదల బంద్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈ సంవత్సరం వర్షాలు సరిగ్గా కురువనందున ఎగువ నుంచి నీటి విడుదల లేనందు వల్ల ఈనెల 17వ తేదీన నీరుపారుదల, వ్యవసాయ సలహా మండలి ఉమ్మడి సమావేశంలో తెలుగుగంగ కాల్వ కింద ఖరీఫ్ సీజన్‌లో పంటలకు మాత్రమే నీళు ఇవ్వడం జరుగుతుందని, రబీ సీజనల్‌లో నీరు విడుదల జరగదని జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు లేనందున నీటి విడుదల ఉండదని తెలిపారు. జిల్లాలోని రైతులు ఈ సీజన్‌లో తెలుగుగంగ, కేసీ కెనాల్, ఎస్ఆర్‌బీసీ పరివాహాక ప్రాంత ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలైన మినుము, పెసర, కొర్ర వంటి పంటలు సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

# ధైర్యంగా ఉండండి పార్టీ అండగా ఉంటుంది : బొజ్జమ్మ



ఆర్థిక సాయాన్ని అందిస్తున్న బొజ్జమ్మ

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** ధైర్యంగా ఉండాలని పార్టీ మీకు అండగా ఉంటుందని వైయస్సార్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు.సోమవారం విధ్యుత్ షార్ట్ షర్యూట్‌కు గురై పూర్తిగా ధ్వంసమై నష్టపోయిన బాధిత కుటుంబాన్ని మంగళవారం ఆమె పరామర్శించారు.ప్రమాదానికి గురైన పరిస్థితులను అడిగి తెలుసుకొని వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ సంధ్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అండగా నిలుస్తాడని కాబట్టి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ప్రమాద పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యంపిటిసి సభ్యులు తపాలా శ్రీనివాసులు నాయుడు,మాజీ యంపిటిసి సభ్యులు ఎర్రగోటి శేఖన్న నాగరాజు తదుతరులు పాల్గొన్నారు.

# వైపీపీ అరాచకాలకు చరమగీతం పాడుదాం

## – మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** వైసీపీ ఆరాచకాలకు చరమ గీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జీ మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ధణాపురం గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఇంటింటికెళ్లి బాబు అధికారంలోకి వస్తే అభివృద్ధి పథకాలగురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారం రావడం ఖాయమన్నారు. వైసీపీ నాయకుల ఆటలు ఇక సాగవన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం అభివృద్ధా?

## – మాజీ ఎమ్మెల్యే బుడ్డా



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి అంటే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మించడమా అంటూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని యర్రగుంట్ల గ్రామంలో మంగళవారం ప్రజా వేదిక కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేశామని ప్రగల్భాలు చెప్పుకోవడం తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడి వీధి లైట్లు ఇప్పటికి వెలుగులు ఇస్తున్నాయని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నిర్మించిన బిటి రోడ్లు, సిసి రోడ్లు ఉన్నాయే తప్ప ఎక్కడా వైసీపీ ప్రభుత్వం గంపెడు మన్ను వేసిన దాఖలాలు కనిపించడం లేదని ఎద్దేవచేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో యర్రగుంట్ల గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం ఉందే తప్ప అభివృద్ధి చేశామంటున్న సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు ఎక్కడ అని ప్రశ్నించారు. రైతులకు రెండు పంటలకు నీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది కాదా అని తెలిపారు. గొప్పలు చెప్పుకునే నాయకులు రబీ సీజన్ పంటలకు నీరు ఇవ్వలేమని తెలుపుతుంటే విడ్డూరంగా ఉంద న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో మూడున్నర టిఎంసిల నీటి నిల్వ ఉన్న సమయంలోనూ నియోజకవర్గంలో రెండు పంటలకు నీరు అందించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రబీ పంటకు నీరు అందివ్వలేక రైతులను కష్టనష్టాలకు గురి చేస్తున్నారని తెలియజేశారు. వైసీపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మకండి అంటూ ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బన్నూరు రామలింగారెడ్డి, నరసింహారెడ్డి, కంచెర్ల సురేష్‌రెడ్డి, భోజనం మల్లేశ్వర్‌రెడ్డి, వెంకటరామయ్య, తాటికొండ బుగ్గరాముడు, గ్రామ నాయకులు దూదేకుల సిద్ధయ్య, గోవిందరెడ్డి, బాలవెంకట్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, జనసేన నాయకులు సురేష్, ఆచారి, దేవలాపురం సర్పంచు పెద్దన్న, నానుగొండ కృష్ణారెడ్డి, డిష్ రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రకు పేర్లను నమోదు చేసుకోండి

## మున్సిపల్ కమీషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని డోన్ మున్సిపల్ కమీషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేది నుండి 2024 జనవరి 24వ తేది వరకు జరిగే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఇందులో వ్యక్తిగత క్రీడలు, సామూహ క్రీడలు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారు 15 సంవత్సరాల వయస్సు పైబడిన స్త్రీలు, పురుషులు అర్హులన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు, వాలంటీర్లకు ప్రవేశం లేదన్నారు. ఒక క్రీడాకారుడు రెండు క్రీడా పోటీలో పాల్గొనవచ్చని, పోటీల్లో పాల్గొనే వారు ప్రభుత్వం ప్రకటించిన ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా గాని, 1902 కి ఫోన్ చేసి గాని, మీ సమీపంలోని వార్డు సచివాలయాలలో గాని ఈనెల 27వ తేది నుండి డిసెంబర్ 13వ తేది లోపు ఆధార్‌కార్డు, ఐడి కార్డు కోసం ఫోటో, సెల్ నెంబర్‌లతో పేర్లను నమోదు చేసుకోవాలని, పట్టణంలోని పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ, పిజి కళాశాలలు, ఐటిఐ, స్కిల్ డెవలప్‌మెంట్ కోచింగ్ సెంటర్లు, ఇతర విద్యా సంస్థల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# కల్లుదేవకుంటలో ఆర్థిక, సాంకేతిక, అక్షరాస్యతపై అవగాహన




సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట ప్రాథమిక సహకార సంఘం బ్యాంకు కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక, సాంకేతిక, అక్షరాస్యతపై రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు కెడిసిసి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శివశంకర్ గౌడు, బ్యాంకు ఆర్థిక సలహాదారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిఎంజెవై, డిజిటల్ సేవలు, బ్యాంకు లోన్లు, లాకర్ సదుపాయాలు, ఇంటర్నేట్‌పై అవగాహన, ఏటిఎంపై ఉపయోగాలు, పాన్‌కార్డు ప్రాముఖ్యత, తదితర అంశాలపై వివరించారు. సిబిల్ స్కోర్ బ్యాంకు సేవలు అతీ ముఖ్యమైందన్నారు. రుణాలను సకాలంలో చెల్లిస్తే సిబిల్ స్కోర్ పెరుగుతుందని వివరించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి ప్రపంచంలో అక్షరాస్యత, ప్రాముఖ్యత, ఇంటర్నేట్ ఆన్‌లైన్‌విధానం ఎంతో ప్రాముఖ్య కలిగి ఉన్నాయని వివరించారు. ప్రతి ఒక్కరు కూడ తమ పిల్లలను చదివించుకోవడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైసీపీయువ నేత విఖ్యాతరెడ్డి, సంఘం సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది వెంకటేష్, మోహన్, కిశోర్, ఉప సర్పంచు సంజన్న, తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు చట్టసభల్లో

# రిజర్వేషన్లు కల్పించే పార్టీలకు మద్దతు

## – జ్యోతిరావుపూలే విగ్రహానికి 113వ వర్ధంతిగా నివాళులు



జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్:** బీసీల వెనుకబాటు తనానికి చట్టసభల్లో రిజర్వేషన్ లేకపోవడమే కారణమని చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేవరకు పోరాటం చేస్తామని పార్టీలు మా పోరాటానికి మద్దతునిచ్చేవారికి బీసీ సంఘం మద్దతు ఎన్నికల్లో ఇస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘురాముడు యాదవ్ అన్నారు. పట్టణంలోని వేంపెంట రహదారిలో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి 133వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లిటిల్ ఏంజెల్ స్కూల్ కరస్పాండెంట్ ఇమ్మానుయేలు, ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షులు నాగశేషులు, ఎంఆర్‌పీయస్ జిల్లా కార్యదర్శి నాగశేషులు, కేవీపీయస్ రామదాసు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే థామస్ పైన్ రాసిన రైట్ ఆస్మాన్ మానవ హక్కులు అనే గ్రంథాన్ని చదివి దాంతో జ్యోతిరావు పూలే ప్రభావితుడు అయ్యారని 1848లో బ్రాహ్మణ మిత్రుని పెళ్లి సందర్భంగా అవమానాలకు గురయ్యాడని భారతదేశంలో మనుధర్మాన్ని వ్యతిరేకిస్తూ మానవ ధర్మం అనే సంఘాన్ని స్థాపించారని అన్నారు. 1848లో భారతదేశ చరిత్రలో దళిత బాలికల కోసం తొలిసారిగా హాస్టల్‌ను ప్రారంభించారు. వారి విద్యాబోధనకై స్త్రీలు ముందుకు రానందున తన భార్యకు చదువు నేర్పి ఉపాధ్యాయురాలిగా చేశాడు. 1851లో బాలికల కోసం శాశ్వత ప్రాతిపదికపై మరో పాఠశాలను స్థాపించాడు. ఆ తర్వాత 1857లో జూలై 3వతేదీన భారతదేశ చరిత్రలో అతి శూద్రులైన అస్పృశ్య కోసం ప్రథమంగా పాఠశాలను ప్రారంభించారు. 1869లో అంటరాని వారికోసం గృహాలను నిర్మించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నాగేశ్వరావు యాదవ్, శివుడు, రామకృష్ణ, సీఐటీయూ అధ్యక్షుడు శ్రీనివాసులు, తెదేపా పట్టణ అధ్యక్షుడు కలీలుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎస్‌డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ ప్రెసిడెంట్ హుసేన్‌బాష జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి తదనంతరం మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే కులవివక్ష నిర్మూలనతో పాటు మహిళెద్దరణకు కృషి చేశారని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని ఈ సంఘంలో అన్నిమతాలు, ప్రజలు కూడా చేరవచ్చని అన్నారన్నారు. సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలని వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారని, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి భారతీయులలో ఈ జంట వున్నారని విద్యయొక్క విశ్వీకరణ సమర్పించిన మొదటి సంస్కర్త అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపిఐ శ్రీశైలం అసెంబ్లీ కమిటి మెంబర్ ఆరిఫ్ హుసేన్, సద్దాం, మండల నాయకులు రహిమాన్, రఫి, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు కృషి

## – ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మహాత్మజ్యోరావుపూలే వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం శరీన్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం బిర్లాగేట్ కూడలిలో ఉన్న మహాత్మజ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్‌రెడ్డి, తిరుపాల్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

# జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం



వైకాపా జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** దేశంలో మరి ఎక్కడా లేని విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, భవిష్యత్తులోనూ ఇదే తరహాలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందేనని ఎంపీటీసీ ఆవుల ఆదిలక్ష్మి, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్లు హనుమంతరెడ్డి, లులానాయక్ అన్నారు. మంగళవారం కడమకుంట్ల గ్రామ సచివాలయంలో పార్టీ మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్, సచివాల మండ ల కన్వీనర్ హనుమంతు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వైకాపా పతకాన్ని ఆవిష్కరించారు. సచివాలయంలో అధికారులతో కలిసి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న సుపరిపాలన చరిత్రలో ప్రత్యేక అధ్యాయమన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి ప్రగతి పట్టాలపై దూసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ తిరుమలయాదవ్, పంచాయతీ కార్యదర్శి గోపాల్, సింగిల్‌విండో మాజీ ఉపాధ్యక్షుడు లోకనాథ్‌రెడ్డి, వైసీపీ నాకులు అల్లాబకాష్, రామక్రిష్ణ, చౌడప్ప, చాంద్‌బాష, నారాయనస్వామి, హుసేన్‌పీరా, రోళ్ళపాడు చిరంజీవి పాల్గొన్నారు.

భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వమే

# అధికారికంగా నిర్వహించాలి

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** ఈ నెల 30వ తేదిన భక్త కనకదాసు జయంతి కార్యాక్రమాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని హొళగుంద మండల మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షుడు పంపన్న,సలహదారడు శేశప్ప, ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్, ఎల్లార్తి దరగప్ప, వందవాగలి శేశన్న,నెరణికి సోమప్ప మాట్లాడుతూ ప్రభుత్వం జయంతిని నిర్వహించేందుకు జీవోను విడుదల చేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో గాదిలింగ, మల్లికార్జున, గోపాల్, శరణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కురువ సమఘం నాయకులు

# నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి

## సిఈఓ శ్రీనివాస్



మాట్లాడుతున్న సిఈఓ శ్రీనివాస్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మహిళలు స్వయం ఉపాధి పొంది, ఆర్ధికంగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధ సంస్థ ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సిఈఓ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సెరికల్చర్ భవనం నందు ఏర్పాటు చేయబోయే నైపుణ్యాభివృద్ధి సంస్థ భవనం కొరకు మరమ్మతుల ఏర్పాట్లను పరిశీలించేందుకు సిఈఓ శ్రీనివాస్ మంగళవారం ప్యాపిలికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెరికల్చర్ భవనాన్ని మరమ్మతులు చేసి మహిళలకు నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. 30 మందికి ట్రైనింగ్, మరో 30 మంది మహిళలకు కుట్టులో శిక్షణ కల్పించి, కుట్టిన దుస్తులకు దినసరి వేతనం కింద మహిళలకు కుట్టిన దానికి అయ్యే ఖర్చును ఇస్తామని, భవిష్యత్తులో దినసరి వేతనాన్ని మరింత పెంచేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఎల్ఓ ప్రతాప్‌రెడ్డి, జేడిఎం కిరణ్, వైకాపా నాయకులు వ్యవసాయ సలహమండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రామచంద్రారెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి, కమతం భాస్కర్‌రెడ్డి, ప్యాపిలి ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, రాజా మురళీకృష్ణ, బుగ్గన గజేంద్రనాథ్‌రెడ్డి, పోతుదొడ్డి కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే టిడిపి నాయకులు కొప్పరవు రవిప్రసాద్, సతీష్, అబ్దుల్లాపురం బాషలు అన్నారు. మంగ ళవారం పూల వర్ధంతిని పురస్కరించుకొని సంగమేశ్వరం సర్కిల్లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి టిడిపి నాయకులు పూలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, అణగారిని వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యమని మహిళలకు విద్యనందించేందుకు పూలే ఎంతో కృషి చేశారని అన్నారు. అణగారిన వర్గాల ప్రజలు బాగుండాలని వారి కోసం ఎంతో కృషి చే శారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు మనుష్యులంతా ఒక్కటేనని, అంటరానితనం , అస్పృశ్యతలను రూపుమాపేందుకు ఎంతగానో కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని అన్నారు. అలాంటి మహనీయులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సమజాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని అన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ మారూఫ్ఆసియా, ప్రజాప్రతినిషధులు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, బిసి సంక్షేమ సంఘం నాయకులు పూలే వర్ధంతిని పురస్కరించుకొని సంగమేశ్వరం సర్కిల్లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించి ఆయన సేవల గురించి కొనియాడారు.



జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పిస్తున్న దృశ్యం

# జ్యోతిరావు పూలేకు నివాళులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శి పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చారన్నారు. తన భార్య సావిత్రిభాయి పూలేకు విద్యను నేర్పి విద్యాసంస్థలను నెలకొల్పి విద్యనందించిన గొప్ప ఆదర్శనీయుడని అలాంటి మహనీయున్ని స్మరించుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు.



జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న హబీబుల్లా

# మీదివేములలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మీదివేముల గ్రామంలో మంగళశారం వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఉచిత గ్యాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పద్మనాభరెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగన్మోహన్‌రెడ్డి, రమేష్‌నాయుడు, మద్దయ్య, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు.

# రక్తాదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి...



రాముయాదవ్‌ను సన్మానిస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు తమ రక్తాన్ని దానం చేసి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడాలని గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గుంతకల్ ప్రభుత్వ హాస్పటల్ నందు ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో రక్తదానం చేసిన రక్త దాతలకు, స్థానిక ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు 16 సార్లు రక్తదానం చేసిన ఆలూరు కు చెందిన ఉగాది రాము యాదవ్ కు వారు శాలువా కప్పి సన్మానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్త దానం చేయండి ప్రాణ దాతలు కావాలని అన్నారు. రక్త దానం లో ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ప్రతి ఒకరు స్వచ్ఛందగా ముందుకు రావాలని తెలియ చేసారు.ఈ కార్యక్రమములో జనవిజ్ఞాన వేదిక నాయకులు.ఎస్.లక్ష్మి ప్రసాద్,గుంతకల్ మునిసిపల్ చెర్మన్ భవాని,వైస్ చెర్మన్ మైమూన్, కార్పొరేటరులు ,స్వచ్చంధ సేవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల తనిఖీ

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరులోని ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి -1 రమేష్‌బాబు పరిశీలించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆయనే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పౌష్టికాహారం తప్పకుండా ఉండాలన్నారు. అనంతరం ఎంఈవో కార్యాలయంలోని పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలించారు.



భోజనం వడ్డిస్తున్న ఎంఈవో

# 30న బహిరంగ వేలం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ బుగ్గ రామేశ్వరస్వామి దేవస్థానంలో వివిధ రకాల దుకాణాలు నిర్వహించుకోవడానికి ఈ నెల 30వతేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డిఆర్‌కెవి.ప్రసాద్ తెలిపారు. టెంకాయలు, పార్కింగ్‌ఫీజు, తాత్కలిక కళ్యాణ మండపం, టెంకాయ చిప్పలు సేకరించడానికి, దేవస్థానం ప్రాంగణంలో చెప్పుల స్టాండ్, మూడు దుకణాలు, ఐస్‌క్రీమ్ అమ్ముకోవడానికి, సప్లయ్ సామాన్లు పెట్టుకోవడానికి ఈ బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు దరవత్తు చెల్లించి వేలం పాటల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# లొద్దిపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకలు మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైసీపీ మండల కన్వీనర్ ఎస్.చెన్నారెడ్డి హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ లోటరీబాష, ఈవోఆర్డీ సుబ్బరాయుడు, సర్పంచ్ పుష్పావతమ్మ, ఎంపీటీసీ నాగశిరీష, వైసీపీ నాయకులు పుల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వరరెడ్డి, నాగేంద్రరెడ్డి వెంకటరావుడు, బైరాపురం గ్రామ నాయకులు గోపాల్ రెడ్డి, సచివాలయ కన్వీ నర్లు, వైసీపీ కార్యకర్త లు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెన్నారెడ్డి

సూర్య



# ప్రతి గ్రామానికి నాణ్యతతో కూడిన విద్యుత్ అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రూ.148 కోట్లతో బనవాసి గ్రామంలో విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తదితరులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ప్రాంతానికి, గ్రామానికి నిరంతరమైన నాణ్యతతో కూడిన విద్యుత్ అందించడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డిలు పేర్కొన్నారు. సీఎం క్యాంపు కార్యాలయం నుండి పలు జిల్లాల్లో ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లు,సోలార్ ప్రాజెక్టుల నిర్మాణాల కుశంకుస్థాపనలు,ప్రారంభోత్సవాల్లో భాగంగాఎమ్మిగనూరు మండలం బనవాసిలో నిర్మించనున్న 220/132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బనవాసి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఏపీ ట్రాన్స్కో ఎస్ఈ కృష్ణ కుమార్, ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, ఎంపీపీ కేశన్నాలతో పాటు తదితరులు హాజరైయారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యత విద్యుత్తును సరఫరా చేసేందుకు గాను ట్రాన్స్మిషన్ కెపాసిటీ పెంచుతూ ఎమ్మిగనూరు మండలం బనవాసి లో వ్యవసాయ, గృహరంగం, పారిశ్రామిక అవసరాలు తీర్చేందుకు 12 ఎకరాల విస్తీర్ణంలో 148 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పటివరకు బనవాసి ప్రాంత పరిధిలో 220 /132 /33కె.వి. విద్యుత్ ఉపకేంద్రము లేదని,ఈ విద్యుత్ ఉపకేంద్రము ద్వారా చుట్టుప్రక్కల ప్రాంతాలైన ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ మంత్రాలయం మండలాలు వేగంగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉందన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా పశ్చిమ భాగంలో ఉన్న ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆదోని నియోజకవర్గాలకు 220 కెవి స్థాయిలో పవర్ లేదని, ఈ నియోజకవర్గాలకు కర్నూల్ జిల్లా దిన్నదేవరపాడు సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అందువల్లలో వోల్టేజ్ సమస్యలు ఎక్కువగా ఉండేవని ఇది గమనించిన సీఎం బనవాసి గ్రామంలో 220 /132 /33కె.వి విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు..దీని సామర్థ్యత 320 మెగా వాట్స్ అని పేర్కొన్నారు. బనవాసి గ్రామంలో విద్యుత్ ఉప కేంద్రం, విద్యుత్ లైన్ల ఏర్పాటు చేయడం వల్ల లో ఓల్టేజ్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ఉంటాయన్నారు.. ప్రధానంగా ఈ ప్రాంతములో వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగం, గృహ అవసరములకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ బాబ్రు వహాన్, సుధాకర్, ఈ.ఎస్.సి.గౌడ్, డిఈఈ శివ కుమార్, జోహా, కృష్ణారెడ్డి, ఏఈఈ శ్రీనివాసులు, తంజిల్ భాష, సురేంద్రనాథ్ రెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో బంగారమ్మ, ఎంపీపీ కేసన్న, జడ్పిటిసి అనసూయమ్మ, సర్పంచ్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములపై విచారణకు ఆదేశం

(మేజర్ న్యూస్ కు స్పందన)



సూర్య పేపర్‌లో ప్రచురితమైన కథనాన్ని చదువుతున్న జాయింట్ కలెక్టర్

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో దేవాలయ భూముల అన్యాక్రాంతం అయ్యాయని మూర్తి నరసింహ స్వామి ఆలయ అధ్యక్షుడు వరికుటి సుబ్బరాయుడు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డిలదృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా అదనపు కలెక్టర్ సూర్య దినపత్రికలో వెలువడిన (అక్రమార్కుల చేతిలో ఆలయ భూములు) అనే శీర్షికతో వెలువడిన సూర్య పత్రికను క్షుణ్ణంగా చదివి అక్కడే ఉన్న తహసిల్దార్‌కు విచారించి నివేదికను పంపించాలని ఆదేశించారు. ముత్యాలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ. 138.50 కోట్లతో తలపెట్టిన విద్యుత్ ఉపకేంద్రమును వర్చువల్ పద్ధతిలో ప్రారంభించా రు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్‌కు ఆలయ ధర్మకర్తతో పాటు పలు వురు గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన ఆదేశాలు ఇచ్చారు.

# శ్రీసూర్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** సనాదన ధర్మ వైదిక ప్రచార యాత్రలో భాగంగా శ్రీ విశాఖ శారద పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామిజీ మంగళవారం నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ శివరామక్రిష్ణ దంపతులు ఆయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామిజీ శ్రీ సూర్యనారాయణస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం పరమేశ్వరుడికి రుద్ర మంత్రాలతో జలాభిషేకం, బిల్వార్చన, మహామంగళహారతి నిర్వహించారు. గో రక్షణశాలను సందర్శించి గోవులకు పండ్లు, కూరగాయలు తినిపించారు. 41వవార్డు కార్పొరేటర్ గాజుల శ్వేతారెడ్డి దంపతులు స్వామిజీ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ ఉద్యోగానికి ఎన్ని కష్టాలో..!

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మెడికల్ అండ్ హెల్త్, నర్సింగ్ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి పెద్ద ఎత్తున యువత తరలివచ్చారు. గత మూడురోజులుగా నిరుద్యోగులు పడుతున్న నిరుద్యోగ యువత వర్ణనాతీతంగా మారింది. యువతకు కనీస వసతులు కల్పించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన నిరుద్యోగులు



# భద్రత ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి



భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ రఘువీర్ రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్:** ఈ నెల 30వ తేదీన అవుకు రెండవ టన్నల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి అవుకు టన్నల్ నుండి 600మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించి తీసుకోవలసిన భద్రత చర్యలపై కొన్ని సూచనలు చేశారు.హెలిప్యాడ్‌ను పరిశీలించి తీసుకోవలసిన భద్రత చర్యలపై కొన్ని సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నల్ వరకు ఉన్న రహదారి వెంట బందోబస్తు సిబ్బందిని నియమించాలని హెలిప్యాడ్ వలయం చుట్టూ ఐరన్ బాడికేడింగుల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఏరాపటు చేయాలని, అవుకు టన్నల్ వద్ద గల రోడ్డకిరివైపులా బారికేడింగు వద్ద మరియు టన్నెల్ ఫోటోస్ ప్రదర్శన వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితోపాటు డోన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సంతోష్, ఇంటెలిజెన్స్ డీఎస్పీ గోపాలకృష్ణ, ఆర్అండ్‌బిఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మ్యాక్స్ ఇన్ఫ్రా లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీహరి, రూరల్ వాటర్ సప్లై ఎస్.ఈ మనోహర్, ఎలక్ట్రీసిటీ డిపార్ట్‌మెంట్ ఎ.ఈ పక్కిరయ్య, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ సూర్యమౌలి, బనగానపల్లె సి.ఐ తిమ్మారెడ్డి, అవుకు ఎస్.ఐ విష్ణు నారాయణ పాల్గొన్నారు.

# వచ్చే నెల 10నుంచి కులగణన



మాట్లాడుతున్న కమిషనర్ భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల 10వతేదీ నుంచి ప్రభుత్వం కులగణన చేపడుతుందని నగర కమిషనర్ భార్గవతేజ వెల్లడించారు. మంగళవారం సుంకేసుల రోడ్డులోని ఎస్‌బీఐ కాలనీలో ఉన్న కొత్త మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సచివాలయ, మున్సిపల్ సిబ్బందికి రెండురోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక పరిధిలోని వార్డు కార్యదర్శులు కులగణన కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలన్నారు. అలాగే ఈ కులగణనను పకడ్బందీ చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు పైనే మురుగు నీరు నిల్వ..

**మురుగు నీటిలో నడిచేదెట్ల..స్పందించని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జాలవాడీ గ్రామంలో ప్రధాన రహదారి పైనే మురుగు నీరు అడుగు వరకు నిల్వ ఉండటం వల్ల నడిచేదెట్ల అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గ్రామ సర్పంచి, పంచాయతీ కార్యదర్శి కాని పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. పాఠశాలలకు వెళ్ళే చిన్నారులు బురద నీటిలోనే వెళ్లి రావాల్సి వస్తుందనిగ్రామస్తులు అంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే మరింత పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుందని ప్రజలు వాపోతున్నారు. మురుగు నిల్వ వల్ల విపరీతమైన దోమలు వృద్ధి చెంది డయేరియా. డెంగ్యూ. మలేరియా. టైఫాయిడ్.తో పాటు విషజ్వరాలు సోకి ఆస్పత్రుల పాలవుతున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ పార్టీల మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు తమను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి. సమస్యలు పరిష్కారం. తాగునీరు. వీధి దీపాలు. రోడ్లు. మురుగు కాలువలు నిర్మాణాలను వంటివి పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చి తీరా తమ చేత ఓట్లు వేయించుకొని తీరా గెలిచిన తర్వాత తమ సమస్యలు గాలికి వదిలే శారని వారు ఆరోపిస్తున్నారు.గ్రామంలో అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నా కనీసం ప్రజాప్రతినిధులు, అధికారులు ఏ ఒక్క సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం పరస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక గ్రామ సర్పంచి,పంచాయతీ కార్యదర్శి జోక్యంచేసుకొని రోడ్డు పై ఉన్న మురుగు నీరు నిల్వ ఉన్న నీటిని తొలగించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.



# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే అని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు, రాష్ట్ర పార్టీ బీసీ సాధికర కమిటీ కన్వీనర్ వై. నాగేశ్వరరావుయాదవ్, కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. మంగళవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య నేర్చుకుంటే అందరూ అభివృద్ధి చెందుతారన్న ఉద్దేశ్యంతో జ్యోతిరావుపూలే విద్యకు పెద్దపీట వేశారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నేటి యువతరం కూడా జ్యోతిరావుపూలేను ఆదర్శంగా తీసుకని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు సత్రం రామక్రిష్ణుడు, సంజీవలక్ష్మి, నాగేంద్ర, పరమేష్, తిరుపాల్‌యాదవ్, మహేష్‌గౌడ్, రజక రాంబాబు, నాగరాజుయాదవ్, రాజుయాదవ్, విజయ్‌కుమార్, షేక్షావలి, శివశంకర్‌నాయుడు, ఆనంద్, నరసింహులు పాల్గొన్నారు.




నివాళులర్పిస్తున్న దృశ్యం